నగర కేంద్రంగా మహిళల విక్రయం.. పోలీసుల అదుపులో ముఠా సభ్యులు

చార్మినార్, ఫిబ్రవరి 24: ఇతర దేశాల నుంచి మహిళలను అమ్మాయిలను చట్ట విరుద్ధంగా తీసుకువచ్చి నగర కేంద్రంగా దేశం లోని వివిధ ప్రాంతాల్లో విక్రయాలు కొనసాగిస్తున్న ముఠా సభ్యులను సౌత్ జోన్ టాస్క్ ఫోర్స్, చాదర్‌ఘాట్ పోలీసులు సంయుక్తంగా అదుపులోకి తీసుకున్నారు. చాదర్‌ఘాట్ మూసా నగర్ కేంద్రంగా గుట్టుగా సాగుతున్న వ్యవహారంపై సమాచారం అందుకున్న సౌత్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు సోమవారం దాడులు కొనసాగించారు. బాంగ్లాదేశ్ కు చెందిన ఈ ముఠాలో నలుగురు మహిళలు, నలుగురు పురుషులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. అధిక సంపాదనకు ఆశపడిన సభ్యులు మహిళల అక్రమ రవాణాను ఎంచుకున్నట్లు గుర్తించారు. బర్మా దేశం నుంచి యువతులు. బాలికలను ఉద్యోగం, వసతులు కల్పిస్తామనే మాయ మాటలతో నగరానికి తీసుకు వచ్చి అక్రమంగా గదిలో బందిస్తూ తాము చెప్పినట్లు వినక పోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారని భయపెడుతూ వారిని అమ్మకాలకు పెట్టేవారని తెలిపారు. ముఠ సభ్యులను అదుపులోకి తీసుకున్న పోలీసులు ఇప్పటి వరకు ఎంత మందిని ఎక్కడెక్కడ అమ్మకాలకు పాల్పడ్డారో విచారిస్తున్నా

క్రికెట్‌లో విజేతగా నాంపల్లి జడ్జిల జట్టు

నాంపల్లి క్రిమినల్ కోర్టులు, ఫిబ్రవరి 24 : నాంపల్లి క్రిమినల్ కోర్టుల బార్ అసోసియేషన్ మాజీ ప్రధాన కార్యదర్శి ఎమ్.బాల్ రాజ్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్‌లో నాంపల్లి కోర్టుల జడ్జిల జట్టు విజేతగా నిలిచింది. ఆదివారం జరిగిన ముగింపు కార్యక్రమానికి జస్టీస్ విజయ్‌సేన్‌రెడ్డితోపాటు నగేష్ భీమపాక ముఖ్య అతిథులుగా హాజరయ్యరు. నాంపల్లి క్రిమినల్ కోర్టుల బార్ అసోసియేషన్ జట్టుతో తలపడిన జడ్జిల జట్టు ఉత్తమ ప్రదర్శనతో విజేతగా నిలిచింది. విజేత జట్టుకు జస్టీస్ విజయ్‌సేన్ రెడ్డి ట్రోఫీని బహూకరించారు. జస్టీస్ నాగేష్‌భీమపాక సైతం బహుమతుల్ని ప్రదానం చేశారు. బార్ అసోసియేషన్ తరపున ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీని అందరూ ఆస్వాదించారు. అధిక సంఖ్యలో న్యాయవాదులు, కోర్టు సిబ్బంది ఈ మ్యాచ్‌ను తిలకించేందుకు పీర్జాడిగూడ మైదానానికి చేరుకున్నారు. రెండురోజులుగా టోర్నీని నిర్వహించేందుకు నాం పల్లి బార్ అసోసియేషన్ విషేషంగా కృషి చేసింది. ఇరుజట్ల సభ్యులకు తెలంగాణ హైకోర్టు జస్టిస్‌లు బహుమతుల్ని ప్రదానం చేశారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని అంబర్‌పేట డివిజన్ కార్పొరేటర్ విజయ్‌కుమార్ గౌడ్ సూచించారు. సోమవారం డివిజన్లోని మున్సిపల్ కాలనీలో చేపడుతున్న సీసీ రోడ్డు ప్యాచ్ వర్క్ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సానికులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

– గోల్నాక, ఫిబ్రవరి 22

వాహనాల దారి మళ్లింపు ఇంకెన్ని రోజులు?

- ఇబ్బందులు పడుతున్న స్థానికులు
- పట్టించుకోని అధికారులు

అబిడ్స్ ఫిబ్రవరి 24 : గోషామహల్ ప్రధాన రహదారిలో నాలా పై కప్పు కూలడంతో వాహనాల రాక పోకలకు దారి మళ్ళించారు. దీంతో ఈ రహదారి మీదుగా రాక పోకలు సాగించే వాహన దారులు నరకం అనుభవిస్తున్నారు.

హోల్‌సేల్ దుకాణాలు మూసుకునే దుస్థితి..

హోల్‌సేల్ వ్యాపారులు దుకాణాలు మూసుకునే దుస్థితి ఏర్పడింది. అధికారుల నిర్లక్ష్యం ఇటు వ్యాపారులకు అటు ప్రజలకు శాపంగా మారింది.

ఏడాది కాలంగా ఆరుసార్లు కుప్ప కూలింది..

ఏడాదిన్నర కాలంగా గోషామహల్ చాక్నవాడి నాలా పైకప్పు ఆరుసార్లు కుప్పకూలింది. గతంలో చాక్నా వాడి నాలా ఒక్కసారిగా కూలి పోలిపోవడంతో పలు వాహనాలు ధ్వంస మయ్యాయి. ఆ నాలా పైకప్పు పూర్తి అయ్యిందో లేదో మరో మారు కుప్పకూలింది. దీంతో పరిస్థితి మొదటికి వచ్చింది. తదనంతరం గత మూడు మాసాల్లో మూడుసార్లు నాలా పైకప్పు కుప్ప కూలి ప్రజలకు ఎటు పాలుపోని పరిస్థితి దాపురించింది. తాజాగా పాత ముంబై హైవే దారు సలాం నుంచి గోషామహల్ వెళ్లే ప్రధాన రోడ్డుపై చాక

గోషామహల్ రహదారిలో ఏర్పాటుచేసిన బారికేడ్లు

నావాడి మలుపు వద్ద శుక్రవారం రాత్రి నాలాపై ఉన్న రోడ్డు కుప్ప కూలింది. వరుసగా జరుగుతున్న ఈ ఘటనలతో స్థానికులు, వ్యాపారులు బెంబేలెత్తి పోతున్నారు. పాత ముంబై హైవే రహదారి కావడంతో ఈ రోడ్డుపై నిత్యం వేల సంఖ్యలో భారీ వాహనాలు రాక పోకలు సాగిస్తుంటాయి. శుక్రవారం రాత్రి జరిగిన ఘటనతో అంతర్రాష్ట్ర రహదారికి దారి తీసే రెండు వైపులా పోలీసులు, జీహెచ్ఎంసీ అధికారులు కలిసి దారి మూసివేస్తూ భారీ కేడ్లు ఏర్పాటు చేశారు. దీంతో గోషామహల్ అలాస్కా వద్ద ఇటు దారుసలాం కూడలి వద్ద భారీ కేడ్లు ఏర్పాటు చేసి రోడ్లు మూసివేశారు. ఈ ప్రాంతంలో టింబర్ డిపోలు, ప్లైవుడ్, శానిటరీ, హార్డవేర్, హోల్ సేల్ దుకాణాలు రెండు వందల వరకు ఉన్నాయి. ఇప్పుడు ఉన్న పరిస్థితి ప్రకారం రోడ్డు తిరిగి ప్రారంభించాలంటే కనీసం రెండు నెలలు పట్టే అవకాశం ఉంది. అప్పటి వరకు తమ వ్యాపారాల పరిస్థితి ఏమిటంటూ వ్యాపారాలు ప్రశ్నిస్తున్నారు. శాశ్వత పరిష్కారం లేదా అంటూ పెదవి విరిస్తున్నారు. నాలా ఎక్కడ ప్రారంభం అయ్యి ఎక్కడ ముగుస్తుందో అక్కడి వరకు పూర్తిగా పునర్ నిర్మిస్తే తప్ప సమస్య శాశ్వత పరిష్కారం అయ్యేలా కనిపించడం లేదు. కూలినప్పుడల్లా కంటి తుడుపు చర్యగా పనులు చేసి చేతులు దులుపుకుంటే ఎలా అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

బహుమతులు ప్రదానం

సరూర్‌నగర్ స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి కరాటే ఛాంపియన్ షిప్ పోటీలలో నగరానికి చెందిన పలువురు బహుమతులను సాధించారు. నియోజకవర్గానికి చెందిన అవినాశ్, ప్రదీప్, రిషి, ఇషిక, అభిషేక్, హర్షిత్ ప్రతిభను కనబరిచి బహుమతులను పొందారు. బహుమతులను పొందిన విద్యార్థులను పలువురు అభినందించారు.

– అబిడ్స్, ఫిబ్రవరి 24

నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత ఇవ్వాలి

మేరు కులస్తులకు నామినేటెడ్ పదవుల పంపకంలో తగిన ప్రాధాన్యత ఇవ్వాలని యువజన సంఘం నాయకులు పొల్కం శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కను ఆయన నివాసంలో కలిసి వినతి పత్రం సమర్పించారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ.. మేరు కులస్తులు రాజకీయంగా వెనుకబడి ఉన్నారని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తమ కులానికి తగిన ప్రాధాన్యతం కల్పిస్తుందని ఆశించినట్లు చెప్పారు. త్వరలో నియమించబోయే నామినేటెడ్ పదవులలో తమ కులస్తులకు తగిన ప్రాధాన్యత కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తనకు చైర్మన్ పదవి ఇవ్వాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ రేవంత్ రెడ్డికి కూడా వినతి పత్రం సమర్పించినట్లు పేర్కొన్నారు.

– అబిడ్స్, ఫిబ్రవరి 24

నేటి విద్యార్థులే రేపటి పౌరులు

మెమెంటోలను అందజేస్తున్న రెసిడెన్షియల్ స్కూల్స్ సొసైటీ డైరెక్టర్ రమణకుమార్

అబిడ్స్, ఫిబ్రవరి 24 : తెలంగాణ బయోలాజికల్ సైన్స్ ఫోరం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన బయాలజీ స్టేట్ టాలెంట్ టెస్ట్ విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. నగరంలోని గగన్ విహార్‌లో గల తెలంగాణ స్కూల్ రెసిడెన్షియల్ సొసైటీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో బహుమతు ల ప్రదానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రెసిడెన్షియల్ అండ్ మోడల్ స్కూల్స్ డైరెక్టర్ రమణకుమార్, ఓపెన్ స్కూల్ సొసైటీ డైరెక్టర్ శ్రీహరి విద్యార్థులకు బహుమతి, మెమెంటో, ప్రశంసా పత్రాలను ప్రదానం చేశారు. తెలంగాణ బయోలాజికల్ సైన్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు పెసర ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలోని 33 జిల్లాలలోని అన్ని పాఠశాలల్లోని విద్యార్థులకు జీవశాస్త్ర ప్రతిభాపాటవ పోటీలు నిర్వహించి ప్రథమ ద్వితీయ స్థాయిలో విజేత లైన వారికి బహుమతులు ప్రదానం చేసినట్లు తెలిపారు. టీబీఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, కోశాధికారి రామకృష్ణ,సిద్దిపేటకు చెందిన అనిల్ కుమా ర్, నాగరాజు, ఖమ్మం జిల్లా రేపాల శ్రీనివాసరా వు, మల్కాజిగిరి అధ్యక్షురాలు కవిత, బయాలజీ ఫేకల్టీ మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

రోడ్డుపనులు ప్రారంభం

అంతర్గత రోడ్లు నిర్మాణానికి అధికారులు కృషి చేస్తున్నారు. టోలిచౌకి సమతా కాలనీలో రూ.2.90కోట్లతో వీడీసీసీ రోడ్ల నిర్మాణ పనులను అధికారులు చేపట్టారు. ఈ పనులను సోమవారం కాలనీ అధ్యక్షుడు సయ్యద్ ముజీబ్ అహ్మద్‌తో కలిసి ఏఈ మోహన్‌రావు ప్రారంభించారు.

– మెహిదీపట్నం

దేశవ్యాప్తంగా బీసీల కులగణన చేపట్టాలి

సమావేశంలో మాట్లాడుతున్న జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ తదితరులు

కాచిగూడ, ఫిబ్రవరి 24: దేశవ్యాప్తంగా బీసీల కోసం కులగణన జరిగినప్పుడే బీసీల బతుకులు మారుతాయని బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ అన్నారు. వెంటనే దేశవ్యాప్తంగా బీసీల కుల గణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. సోమవారం కాచిగూడలో ఆయన మాట్లాడుతూ చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ పెంచడానికి రాజ్యాంగ సవరణ చేయాలని డిమాండ్ చేశారు.స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు గడిచిన ప్పటికీ బీసీలకు విద్య, ఉద్యోగాల్లో ఇప్పటికీ అన్యాయం జరుగుతూనే ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వేముల రామకృష్ణ, రఘుపతి, మట్ట జయంతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు

విధి నిర్వహణలో అప్రమత్తతో వ్యవహరించాలి

గుడిమల్కాపూర్‌లోని కింగ్ ప్యాలెస్‌లో నిర్వహించిన సౌత్ వెస్ట్ జోన్ పరిధి సమావేశంలో పోలీస్‌లనుద్దేశించి మాట్లాడుతున్న సౌత్,వెస్ట్ జోన్ డీసీపీ చంద్రమోహన్

కార్వాన్, ఫిబ్రవరి 24: విధి నిర్వహణలో పోలీసులు ఎక్కడా అలసత్వం లేకుండా విధులు నిర్వహించాలని సౌత్, వెస్ట్ జోన్ డీసీపీ చంద్రమోహన్ అన్నారు. సౌత్, వెస్ట్ జోన్ పరిధిలోని ఏసీపీలు పోలీస్ స్టేషన్‌ల అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించి వారికి విధి నిర్వహణలో తీసు కోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులకు వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత విధి నిర్వహణలో ఉండే పోలీసులదేనన్నారు. ప్రజలకు శాంతి భద్రతల విషయంలో సమస్యలు తలెత్తకుండా చూడాల్సిన పూర్తి బాధ్యత పోలీసులదేనన్నారు. ఈ క్రమంలో ముఖ్యంగా నిత్యం ప్రజల మధ్య తిరిగే బ్లూ కోల్ట్స్ టీం, పెట్రో కార్ టీంలు ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండడం వల్ల సమాజంలోని ప్రతి విషయంపై సమాచారం అందుతుందని పోలీసులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్‌లు, ఎస్.ఐలు. ఏఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

చేతిరాత పోటీలు

అక్షర హ్యాండ్ రైటింగ్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వాహకులు ఎండి మెరాజ్ అహ్మద్ నేతృత్వంలో విద్యార్థులకు రాష్ట్ర స్థాయి చేతిరాత పోటీలు నిర్వహించగా చేతిరాతలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన వారికి బహుమతుల పంపిణీ కార్యక్రమంలో భారత వికాస పరిషత్ తెలంగాణ ప్రాంత సంస్కార్ కన్వీనర్ సాధనా చారి, సలహాదారు బి.సుదర్శన్, ప్రముఖ మెజిషీయన్ చొక్కాపు వెంకటరమణ, సైకాలజిస్టు డాక్టర్ వై.బి శివరమప్రసాద్ తదితరులు పాల్గొని అందజేశారు.

– తెలుగు యూనివర్సిటీ

సత్కారం

అజో విభో కందాళం ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో శ్రీస్వామి పరమర్థానందాజీ బోధనల స్ఫూర్తితో ప్రస్థానత్రయ మహా గ్రంథాలను తెలుగులో ప్రచురించి ప్రచారం చే స్తున్న మద్దూరి రాజ్యశ్రీ–కస్తూరి వీరరాఘవరావు దంపతుల అభినంధన సభ జరిగింది. సాహితీవేత్తలు ఆచార్య అనుమాండ్ల భూమయ్య, డాక్టర్ ఎం.వి.ఆర్. శర్మ, విద్యావేత్తలు డాక్టర్ బుర్రా రామచంద్రశాస్త్రి, రావులపర్తి రాజేశ్వరి, డాక్టర్ వెలువోలు నాగరాజ్యలక్ష్మి పాల్గొని వారిని ఘనంగా సత్కరించారు.

– తెలుగు యూనివర్సిటీ

సాంకేతిక పరిజ్ఞానంపై బ్యాంకింగ్ రంగం దృష్టి సారించింది

చేతన సిన్హాను సన్మానిస్తున్న ప్రొ. సూర్యధనుంజయ

సుల్తాన్ బజార్, ఫిబ్రవరి 24 : ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా బ్యాంకింగ్‌రంగం సాంకేతిక పరిజ్ఞానంపై దృష్టి సారించిందని మన దేశి మహిళ సహకార్ బ్యాంక్ వ్యవస్థాపకురాలు చేతన సిన్హా అన్నారు. సోమవారం కోఠిలోని వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయంలోని దర్బార్ హాల్‌లో డిపార్ట్‌మెంట్ ఆఫ్ కామర్స్, బిజినెస్ మేనేజ్‌మెంట్ హెచ్ఓడీ నజియా సుల్తానా ఆధ్వర్యంలో మహిళలలో ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించే అంశంపై ఫైనాన్షియల్ లిటరసీ వీక్ 2025 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆమె ప్రస్తుతం సమాజంలో డిజిటల్ బ్యాంకింగ్ ప్రా ముఖ్యత పెరిగిందని అన్నారు. వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సూర్య ధనుంజయ , రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ఇండియా రీజినల్ డైరెక్టర్ కమల్ ప్రసాద్ పట్నాయక్, మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లోక పావని, ప్రోగ్రాం డైరెక్టర్ డాక్టర్ నజియా సుల్తానా, ప్రోగ్రాం డాక్టర్ జగదీష్ కుమార్, ఆర్బీఐ ఏజీఎం సీహెచ్‌లక్ష్మీ శ్రావ్య, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బి వి కృష్ణం రాజు తదితరులు పాల్గొన్నారు,

మంచినీటి సమస్యలు పరిష్కరిస్తాం

ప్రజలకు మంచినీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని జలమండలి డివిజన్–3 డీజీఎం శ్రీనివాస్ నాయక్ తెలిపారు. గుడిమల్కాపూర్ డివిజన్‌లోని తాళ్ళగడ్డ, ఉప్పర్ బస్తీలలో మంచినీటి సరఫరా ప్రెషర్‌తో వస్తుండడంతో స్థానికుల ఫిర్యాదు మేరకు శ్రీనివాస్ నాయక్ ఆయా బస్తీలలో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులతో డీజీఎం శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ మంచినీటి సరఫరాలో ఎదురవుతున్న ఇబ్బందులను అధిగమించి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు రాధా క్రిష్ణ, పవన్ సింగ్, శ్రీకాంత్ సాగర్, షేక్ బాయ్, యూనుస్ బాయ్ పాల్గొన్నారు.

– కార్వాన్, ఫిబ్రవరి 24

బీసీ పొలిటికల్ జేఏసీ.. రాష్ట్ర అధ్యక్షునిగా దామోదరాచారి

రవీంద్రభారతి,ఫిబ్రవరి24 : బీసీ పారిశ్రామికవేత్తలను ఏకతాటికపైకి తీసుకువచ్చేందుకు బీసీ పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో పారిశ్రామిక విభాగాన్ని ఏర్పాటు చేసినట్లు బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగంధర్‌గౌడ్ వెల్లడించారు. సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో బీసీ పారిశ్రామిక విభాగానికి దామోదరచారిని రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ పారిశ్రామిక వేత్తలకు ఇస్తున్న రాయితీలు, రిజర్వేషన్లు బీసీ పారిశ్రామికవేత్తలకు కూడా కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాప్రా స్మాల్‌స్కేల్ ఇండస్ట్రీస్ అధ్యక్షుడు యాదయ్యయాదవ్, ప్రధాన కార్యదర్శి విద్యాసాగర్, జాయింట్ సెక్రటరి హీరాలాల్, సభ్యులు బాలు పాల్గొన్నారు.

మల్లేపల్లి లో పెండింగ్ పనులను పూర్తి చేయండి

ప్రజల అవసరాల కోసం చేపట్టిన అభివృద్ధి పనులను అధికారులు వెంటనే పూర్తి చేయాలని నాంపల్లి ఎమ్మెల్యే మహమ్మద్ మాజీ హుస్సేన్ అధికారులకు సూచించారు సోమవారం మల్లేపల్లి డివిజన్ ఎంఐఎం నాయకుడు జాఫర్ ఖాన్ జీహెచ్ఎంసీ సర్కిల్ 12 డిప్యూటీ కమిషనర్ సురేందర్ రెడ్డిని కలిసి డివిజన్లో పెండింగ్లో ఉన్న పనులను చేపట్టాలని కోరారు.

– మెహిదీపట్నం, ఫిబ్రవరి 24

మురుగునీటి సమస్యలు లేకుండా చర్యలు

ప్రజలకు మురుగునీటి సమస్యలు లేకుండా చేయడానికి జీహెచ్ఎంసీ సర్కిల్ 13 అధికారులు అధికారులతో కలిసి చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా కార్వాన్ నియోజకవర్గంలో నానల్ నగర్ డివిజన్లోని ఖాదర్ బాగ్ లో సీవరేజీపైపులైన్నను ఆధునికీకరించే పనులను చేపట్టారు. ఈ పనులను కార్పొరేటర్ ఎండి. నసీరుద్దీన్, నాయకులు షబ్బీర్ ఖాన్ తో కలిసి పర్యవేక్షించారు.

– మెహిదీపట్నం, ఫిబ్రవరి 24

గుర్తుతెలియని వ్యక్తి మృతి

కాచిగూడ, ఫిబ్రవరి 24: గుర్తుతెలియని వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఎస్సై పి. రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. గుర్తుతెలియని వ్యక్తి (45) ఈనెల 21వ తేదీన కుత్బుగుడలోని ఫుట్‌పాత్‌పై ఫిట్స్ వచ్చాయి. సమాచారం అందుకున్న కాచిగూడ పోలీసులు ఆ వ్యక్తిని చికిత్స నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు

బీఆర్ఎస్‌లో చేరికలు

బీఆర్ఎస్‌లో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న బీఆర్ఎస్ నాయకుడు ఆశిశ్‌కుమార్‌యాదవ్

అబిడ్స్, ఫిబ్రవరి 24 : కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ పలువురు యువకులు గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆశిశ్‌కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో బీఆర్ ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆశిశ్‌కుమార్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతి నాయకుడు కార్యకర్త కృషి చేయాలని కోరారు. రాబోయే రోజుల్లో తిరిగి బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనను ప్రజలు గుర్తు చేసుకుంటున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి పేద, బడుగు, బలహీన వర్గాల కు శాపంగా మారిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ విద్యాసంస్థలకు కొమ్ము కాస్తుంది

శ్రీ చైతన్యస్కూల్ ముందు నిరసన వ్యక్తం చేస్తున్న పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్,జిల్లా అధ్యక్షుడు రాకేశ్ తదితరులు

సుల్తాన్‌బజార్, ఫిబ్రవరి 24. రాష్ట్ర ప్రభుత్వం నారాయణ, శ్రీ చైతన్య వంటి కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలకు కొమ్ము కాస్తుందని పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. అనిల్, జిల్లా అధ్యక్షుడు ఎస్. రాకేశ్ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని విమర్శించారు. ఈ మేరకు సోమవారం శ్రీ చైతన్య స్కూల్ ముందు ప్లకార్డులు ప్రదర్శిస్తూ వారు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో నిబంధనలకు విరుద్ధంగా అనుమతి లేకుండానే ముందస్తు అడ్మిషన్లు జరుపడంతో విద్యార్థుల ప్రాణాలు పోతున్నా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పట్టించుకోకపోవడం లేదని దుయ్య బట్టారు. శ్రీ చైతన్య, నారాయణ, ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలతో పాటు అనేక పాఠశాలలు అనుమతులు లేకుండా విచ్చల విడిగా అడ్మిషన్లు నిర్వహిస్తున్నాయని మండిపడ్డారు. విద్యార్థుల తో పాటు వారి తల్లితండ్రులను యాజమా న్యాలు మోసం చేస్తున్నాయని ఆరోపించారు. ఇంత యధేచ్ఛగా అడ్మిషన్లు జరుగు తున్నా అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని వారు ప్రశ్నించారు. రాష్ట్రంలో విద్యార్థుల ప్రాణాలు పోతున్న ముఖ్యమంత్రి, అధికారులు ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థ లకు వత్తాసు పలుకుతూన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎలాంటి అనుమతులు రాక ముందే ముందస్తుగా ప్రైవేట్ విద్యాసంస్థలు అడ్మిషన్ల కార్యకలాపాలు నిర్వహిస్తున్నా సంబంధిత అధికారులు కనీసం తనిఖీలు చేయడం లేదన్నారు. ఒక బ్రాంచి కి అనుమతి తీసుకొని రెండు మూడు బ్రాంచిలను నిర్వహిస్తున్నారన్నారు. అనుమతి ఒక చోట తరగతుల నిర్వహణ మరొక చోట చేస్తున్న విద్యాసంస్థలపై అధి కారులు తక్షణమే చర్యలు తీసుకోవాలను వారు డిమాండ్ చేశారు. కళాశాలలకు అనుమతి రాకముందే అడ్మిషన్లు నిర్వహిస్తూ లక్షలాది రూపాయలు ఫీజు లు వసూలు చేస్తున్నారని తెలిపారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు చేస్తున్న ఫీజుల దోపిడీని అరికట్టడంలో ప్ర భుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. అనుమతి లేని ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్న విద్యాసంస్థలను సీజ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశం లో పీడీఎస్ యూ రాష్ట్ర కమిటీ సభ్యుడు మరియు జిల్లా కార్యదర్శి హరీశ్, దీక్షిత, జిల్లా సహాయ కార్యదర్శి నవీన్, ఖైరతాబాద్ డివిజన్ అధ్యక్షులు అనిల్, జిల్లా నాయకులు శివ భార్గవి,హరని, భీమా, లోకేశ్, ప్రశాంత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గోషా మహల్ నియోజకవర్గం పరిధిలోని నాంపల్లిలో గల ఇందిరా ప్రియదర్శిని కళాశాలను ఎమ్మెల్సీ మీర్జా రహమద్ బేగ్, మల్లేపల్లి కార్పొరేటర్ జాఫర్ ఖాన్ తో కలిసి సందర్శించారు. కళాశాల నూతన భవనాన్ని ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్ర ముఖర్జీ ఆయనకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు

– అబిడ్స్, ఫిబ్రవరి 24

అవార్డుల బహూకరణ

తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ అభినందనలతో ప్రాజ్ఞిక ఫౌండేషన్–ప్రాజ్ఞిక ఆర్ట్స్ అకాడమీ,సీల్‌వెల్ కార్పొరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం రవీంద్రభారతిలోని మెయిన్‌హాల్‌లో ప్రాజ్ఞిక పౌండేషన్ 9వ వార్షికోత్సవాలు, ప్రాజ్ఞిక సిల్వర్ ఎక్సలెన్సీ అవార్డు–2025 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వక్తలుగా సి . పార్థధసారథి(రిటైర్డ్ ఐఏఎస్) అధికారి, సీల్‌వెల్ సిఎండి బండారు సుబ్బారావు, శరత్ బాబు, మార్గం రాజేశ్, నరసింహారెడ్డి , దైవజ్ఞశర్మ తదితరులు విచ్చేసి జ్యోతి ప్రజ్వలనం చేసి అవార్డులను బహూకరించారు.

–రవీంద్రభారతి, ఫిబ్రవరి 24

సర్టిఫికెట్ల ప్రదానం